

డిసెంబర్ నెల

వర్చువల్ సేవా టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి- తిరుమల

భక్తుల సౌకర్యార్థం డిసెంబర్ నెలకు సంబంధించి వర్చువల్ సేవకు సంబంధిత దర్శన టికెట్ల కోటాను టీటీడీ నవంబర్ 16న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇందులో తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకార సేవలకు సంబంధించిన వర్చువల్ సేవ మరియు సంబంధిత దర్శన టికెట్లు ఉన్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

దశల వారీగా రీసర్వే కార్యక్రమం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

భూసమస్యలకు శాశ్వతంగా భూసమస్యలు లేకుండా చేసినట్లయితే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రధానంగా ఏ కార్యక్రమం నిర్వహించిన ఆ కార్యక్రమంలో ఎక్కువ అర్జీలు భూసమస్యలకు సంబంధించి రావడం జరుగుతోందని భావించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని వంద సంవత్సరాలు క్రితం జరిపిన సర్వే కార్యక్రమంలో ఇబ్బందులు వస్తున్నాయని భావించి రీసర్వే నిర్వహించి ఎటువంటి సమస్యలు లేకుండా చేయాలని భావించడం జరిగింది. ఇందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌అటవీ పర్యావరణ మరియు మైనింగ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ కమిటీని కూడా నియమించడం జరిగింది. ఈ ప్రకారం రీసర్వే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టారు. డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించి గ్రామాలకు సంబంధించిన భూముల చిత్రపటాలను ఓఆర్ఐ షీట్లు రూపంలో తెప్పించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినందుకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా తగిన సిబ్బందిని నియమించి తిరిగి రైతులు తెలుసుకోవడానికి 100 రోజులు గడువు ఇచ్చి ఈకార్యక్రమం నిర్వహించబడుతోంది. అందుకే ఈ కార్యక్రమానికి వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు - భూ అనే పేరును పెట్టడం జరిగింది.

చిత్తూరు జిల్లాలోని 31మండలాలలో 822 గ్రామాలలో ఇప్పటివరకు 716 గ్రామాలలో డ్రోన్ సర్వే పనులు పూర్తి చేయడం జరిగింది. మొత్తం 13.2లక్షల వ్యవసాయ భూములు ఉండగా ఇందులో 10.8లక్షల వ్యవసాయ భూములకు సంబంధించి రీసర్వేలో మొదటిదశ అయిన డ్రోన్ సర్వే పూర్తి అయింది. జిల్లాలో వ్యవసాయ భూములకు సంబంధించిన రీసర్వేలో డ్రోన్ సర్వే మొత్తం 86శాతం పూర్తి అయింది. దీని ద్వారా 4370 చదరపు కిలోమీటర్లు డ్రోన్ సర్వే చేయడం జరిగింది. ఈ డ్రోన్‌సర్వే కార్యక్రమాన్ని మొత్తం మూడు సంస్థలు నిర్వహించాయి. సర్వే ఆఫ్ ఇండియా, క్లియర్ వాటర్ డైనమిక్స్, ఆస్ట్రేరియా కంపెనీలు గ్రామాలలో డ్రోన్ సర్వే నిర్వహించాయి. డ్రోన్ సర్వేకు ముందు నిర్ణయించిన గ్రామాలలో గ్రామ సరిహద్దులను గుర్తించి ఆ పాయింట్ వద్ద సున్నం మార్కింగ్ వేయడం జరుగుతుంది. ఆమార్కింగ్ ప్రకారం నిర్ణయించిన హద్దులలో డ్రోన్ సర్వే పూర్తి చేయడం జరుగుతుంది. ఆ తర్వాత సర్వే నిర్వహించిన సంస్థలు, ప్రభుత్వానికి ఓఆర్ఐ షీట్లు పంపడం జరుగుతుంది. ఈలోగా గ్రామకంటాలు, ప్రభుత్వ భూములను గుర్తించడం జరుగుతుంది. ఓఆర్ఐ షీట్లు వచ్చిన తర్వాత వాటిని పరిశీలించి గ్రామంలో ఉన్న గుర్తింపు చిహ్నాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం చేస్తారు. ఆ తర్వాత ప్రతి 250 ఎకరాలకు ఒకసర్వే బందం క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ట్రూథింగ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నుంచి పూర్తిగా ఫైనల్ ఆర్ఓఆర్ వరకు 100 రోజులు సమయం పడుతుంది. ఈ కార్యక్రమం ప్రారంభం నుంచి పూర్తి అయ్యేలోపున ఏ రోజుకు ఆ రోజు గ్రౌండ్ ట్రూతింగ్ చేసే వివరాలను ల్యాండ్ నేచర్‌లను పరిశీలిస్తూ ప్రిలిమనరీ రికార్డ్స్ తయారు చేస్తారు. గ్రౌండ్ వాలిడేషన్ పూర్తిచేసిన తర్వాత 9,(2) నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. అప్పటికే రైతులకు సంబంధించిన భూముల వివరాలను ఈ నోటీసులలో తెలపడం జరుగుతుంది కాబట్టి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత రైతులు 21 రోజుల లోపల ఏవైనా ఆక్షేపాలు ఉన్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చు.



భూ రీ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

భూ వివాదాలు తగ్గుతాయి
- ఎం. హరినారాయణన్, కలెక్టర్



రాష్ట్ర ప్రభుత్వం శాశ్వతంగా భూవివాదాలకు చెక్ పెట్టాలని రీసర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది. చిత్తూరు జిల్లాలోని మొత్తం 822 గ్రామాలు ఉండగా ఇప్పటివరకు 716 గ్రామాలలో డ్రోన్ సర్వే నిర్వహించడంతో 86 శాతం పూర్తి అయింది. 124 గ్రామాలలో రీసర్వే పనులు పూర్తికాగా క్లరికల్ వెరిఫికేషన్ చివరి స్థాయిలో ఉంది. ఈ గ్రామాలలో భూహక్కు పత్రాలు రాగానే పంపిణీకి రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉంది. క్షేత్రస్థాయిలో భూసమస్యలు పరిష్కారంతోపాటు భూహక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. దీంతోపాటు అపరిష్కతంగా ఉన్న రెండు రెవెన్యూ సమస్యలను పరిష్కారం చేయడం, మ్యుటేషన్‌లను చేయడం ద్వారా రైతులకు భూసమస్యలు లేకుండా ఉంటాయి. ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా రానున్నరోజుల్లో ఎటువంటి సమస్యలు లేకుండా ఉంటాయి.

శరవేగంగా రీసర్వే పూర్తి చేస్తాం..
- వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలో రీసర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది. నిరంతరం రీసర్వే కార్యక్రమంపై రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కలెక్టర్‌తో కలిసి పర్యటనలు చేస్తూ రీసర్వే కార్యక్రమంలో డ్రోన్‌సర్వే వేగవంతంగా నిర్వహిస్తున్నారు. 204 గ్రామాలకు సంబంధించి ఓఆర్ఐ సీట్లు రాగా 124 గ్రామాలకు సంబంధించి ఫైనల్ ఆర్ఓఆర్ విడుదల చేయడం జరిగింది. ఇందులో 110గ్రామాలకు సంబంధించి క్లరికల్ వెరిఫికేషన్ పూర్తి అయింది. మిగతా గ్రామాలలో మరో రెండు రోజులలో పూర్తి కానుంది. భూహక్కు పత్రాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేయడానికి అన్ని చర్యలు కలెక్టర్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తాం.

రెవెన్యూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించేందుకు రీసర్వే
- వి.సురేష్ బాబు, తహశీల్దార్, కుప్పం మండలం



గతంలో వంద సంవత్సరాల క్రితంసర్వే కార్యక్రమం నిర్వహించబడింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ముందుకు వచ్చి రెవెన్యూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించేందుకు రీసర్వే కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందించదగ్గ విషయం. క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన డాక్యుమెంట్లు సిబ్బందికి చూపాల్సి ఉంటుంది. ఇంకా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈ కార్యక్రమానికి వారే ముందుకు వచ్చేలా చేస్తే మరింత బాగుంటుంది. ఇప్పటికే చాలా వరకు రైతులు రీసర్వే కార్యక్రమానికి సహకరించి తమకున్న సమస్యలను పరిష్కరించుకొని మ్యుటేషన్ లాంటి సమస్యలు పరిష్కారమవుతాయి.

రీసర్వే ద్వారా భూహక్కును పొందే అవకాశం
- మహాలక్ష్మి,గ్రామ సర్వేయర్, గుట్టపల్లి, కుప్పం మండలం



నేను దాసేగౌనూరు గ్రామసర్వేయర్‌గా పనిచేస్తున్నాను. రీసర్వేలో భాగంగా నాకు గుట్టపల్లి, బోగ్గుపల్లిలో సర్వేపనులు అప్పగించారు. తమ బందాలతో పాటు పనిచేశాను. గ్రామస్తుల సహకారంతో దిగ్విజయంగా అన్నికార్యక్రమాలు పూర్తయ్యాయి. కొత్తగా ఉద్యోగం లోజాయిన్ అయిన నాకు సర్వే పనుల మీద మంచి అవగాహన రావడం జరిగింది.

జిల్లాలో 4062 హెక్టార్లలో వరిసాగు

మార్కెట్‌కు 7711 మెట్రిక్ టన్నులు వస్తాయని అంచనా

సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా 879.7 టన్నులు : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

జిల్లాలో సాధారణ సాగు 7557 హెక్టర్లు ఉందని, అందులో వరి 4062 హెక్టార్ల విస్తర్ణంలో ఉండగా స్థానిక అమ్మకాలు పోను 879.7 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశముందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారయణన్ అన్నారు. సోమవారం సాయంత్రం వరి కొనుగోలుకు సంబంధించి వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య, అరుణ్‌కుమార్, సివిల్ సప్లై విసి, ఎండి వీరపాండ్యన్‌లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7557.7 హెక్టార్లలో సాగు ఉండగా వరి 4062.8 హెక్టార్లలో వరి సాగు జరిగిందని ఒక్కో హెక్టారుకు 4.6టన్నులు ఉత్పత్తి అవుతుందని, మొత్తం 18716 మెట్రిక్ టన్నులు వరి ఉత్పత్తి అవుతుందన్నారు. అలాగే స్థానిక అవసరాలకు 11005 వెళుతుందని, మార్కెట్‌కి 7711.5టన్నులు మార్కెట్‌కి వస్తుందని అందులో ఓపెన్ మార్కెట్‌లో 5390 టన్నులు అమ్మకాలు జరుగుతాయని, స్థానిక మిల్లర్లు 1442టన్నులు కొనుగోలు చేస్తారని సివిల్ సప్లై ద్వారా సుమారు 880టన్నులు కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. వ్యవసాయశాఖ 100శాతం అధ్వర్యంలో ఈ క్రాప్ బుకింగ్, 95 శాతం ఈకెవైసి చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ సాధారణ రకం రూ.2040లని, ఏ గ్రేడ్ రకం రూ.2060లని తెలిపారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

అసిస్టెంట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అఖిల భారత సివిల్ సర్వీస్ శిక్షణలో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్ సోమవారం నగరపాలక కార్యాలయానికి విచ్చేశారు. వత్తిపరమైన శిక్షణలో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ వారం రోజులపాటు నగరపాలక కార్యాలయంలో పాలనాపరమైన అంశాలపై అవగాహన పెంచుకోనున్నారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అసిస్టెంట్ కలెక్టర్‌కు నగరపాలక సంస్థపరిధిలో విభాగాలకు సంబంధించి పాలనాపరమైన అంశాలను వివరించారు. ప్రధానంగా స్పందన వినతుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ, రెవెన్యూ, పురపాలకశాఖకు సంబంధించిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మెప్మా సీఎంఎం గోపి పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ మేఘ స్వరూప్

'స్పందన' కు 159 అర్జీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 159 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 104, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డు శాఖకు 17, వైద్య మరియు ఆరోగ్య శాఖ 4, హౌసింగ్ శాఖ 6, సంక్షేమ శాఖ 8, పంచాయత్‌రాజ్ శాఖకు 5, ఇతరులు 15, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఓకి అందజేశారు. అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా జెసి, డిఆర్‌ఓను జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సకాలంలో వినతులు పరిష్కారం : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినుతులను సకాలంలో పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినుతులపై క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖధిపతులు తప్పనిసరిగా విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను అర్జీదారులకు వివరించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో రెవెన్యూ 3, ప్రజారోగ్యం 1, టిపిఓ 1 చొప్పున మొత్తం ఐదు వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్లనిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో హౌసింగ్ పురోగతిపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ డాక్టర్ జె.అరుణ వార్డుల వారీగా ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయించాలన్నారు. ప్రధానంగా ఇంకా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇతర వస్తువులతో పాటు మేస్త్రీలు, కూలీలను సమకూర్చి... ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలన్నారు. మేస్త్రీలు, కూలీలు రోజూ పనులకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలన్నారు. రోజువారి, వారాంతపు లక్ష్యాలను కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా, చిత్తశుద్ధితో పనిచేయాలని వార్డు కార్యదర్శులు, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ ఏఈ శ్రీధర్, వార్డు అమినిటీ కార్యదర్శులు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

బాలల రంగం ఆధ్వర్యంలో

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా కేంద్రంలో బాలల రంగం జిల్లా కన్వీనర్ షకీలా ఆధ్వర్యంలో బాలలకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు వాళ్ల మీద ఆధారపడి ఉందని అన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచి మంచి అలవాట్లు నేర్చుకుంటూ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా బాలలకు కబడ్డీ, కోకో, క్యారం బోర్డ్, డ్రాయింగ్ లాంటి ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేంద్రన్, చల్లా వెంకటయ్య, ప్రజాశక్తి విలేఖరి బాలసుబ్రహ్మణ్యం, బాలల రంగం నాయకులు అఖిలబాబు, కౌషర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమీక్ష

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్‌కు 4,17,244 మంది ఓటర్లు
పోలింగ్ కేంద్రాలు 304
టీచర్స్‌కు 2,64,03 మంది ఓటర్లు
177 పోలింగ్ కేంద్రాలు : డిఆర్ఓ రాజశేఖర్



ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాపై మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం డిఆర్ఓ సమావేశం హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో స్పెషల్ సమరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాను ఈనెల 19న జాబితా విడుదల చేయడం జరుగుతుందని, ఓటరుగా నమోదు చేసుకొని ఉండి, ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే రెండో విడతగా ఈ నెల 23 నుండి డిసెంబరు 9వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించుటకు సంబంధిత విఆర్ఓలు ఇంటి వద్దకు వస్తారని, వారికి మీ ఒరిజినల్ సర్టిఫికెట్లును చూపించాలన్నారు. ఇప్పటి వరకు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాకు సంబంధించి గ్రాడ్యుయేట్‌కు 4,17,244 మంది ఓటర్లు, టీచర్స్ సంబంధించి 2,64,03మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్రాడ్యుయేట్ సంబంధించి 304 పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ సంబంధించి 177 పోలింగ్ కేంద్రాలు, మండల కేంద్రాలలోనే గ్రాడ్యుయేట్‌కు, టీచర్స్‌కు వేరువేరుగా పోలింగ్ కేంద్రాల వుంటాయని తెలిపారు. ఇంకా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లు నమోదుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి తహశీల్దార్ పద్మజ, డిటి ప్రార్థసారది, వైఎస్సార్సీపీ నుండి మురిగేష్, టిడిపి నుండి సురేంద్ర కుమార్, సీపీఎం నుండి వాడ గంగరాజు, బిజెపి నుండి చిట్టిబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి

డిఎల్ఎస్ఏ కార్యదర్శి కరుణకుమార్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వ్యవసాయరంగంలో అనేక మార్పులు వచ్చాయని, వాటిని ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో వ్యవసాయ, అనుబంధ శాఖలు పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ శాఖలు ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో సమావేశం నందు రైతులు, రైతు కూలీలకు చట్టాల గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇజ్రాయిల్ టెక్నాలజీని ఉపయోగించుకోవడ వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడును వస్తాని తెలిపారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను రైతుల ఉపయోగించుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు వ్యవసాయానికి సంబంధించిన సూచనలు సలహాలను పాటించాలని, ప్రకతి వ్యవసాయంపై మొగ్గు చూపాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకష్ణ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. రాయితీపై ఎరువులు విత్తనాలు వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని, రైతు భరోసా ద్వారా సంవత్సరానికి రూ.13,500లు అందజేస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో వ్యవసాయానికి సంబంధించి ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతం నగిరి నియోజకవర్గంలో ఒక ల్యాబ్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో రోజుకు 10 లక్షల నుండి 20 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని, వ్యవసాయంతో పాటు పశుసంపద పైన కూడా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పిల్లలు విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకుంటూ చదువుకొని ఉన్నతస్థాయికి చేరాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గిరింపేటలో ఉన్న పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, ఉప విద్యాధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌లతో కలిసి జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశంలోని చిత్తూరు జిల్లాకు ఒక విశిష్టత స్థానం ఉందని జిల్లా సంబంధించి గొప్ప నాయకులు, జిడ్డు కష్ణమూర్తి, కట్టమంచి రామలింగారెడ్డి, చిత్తూరు నాగయ్య వంటి ఎందరో మహానుభావులు కలిగిన జిల్లా చిత్తూరుని, మీరు కూడా అంతటివారీగా ఎదగాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, ఉపాధ్యాయలు కలసి జడ్జిని ఘనంగా సన్మానించారు. అపోలో సంస్థ ఇటీవల నిర్వహించిన పరిశుభ్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు జడ్జి, డీఈఓ అందజేశారు.



బాలల దినోత్సవాన్ని ప్రారంబిస్తున్న న్యాయమూర్తి కరుణకుమార్

ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : నాడు-నేడు రెండవ విడతలో చేపట్టే ప్రతిపనిని ప్రణాళికబద్ధంగా అమలుచేసి పూర్తిచేయాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ తెలిపారు. అలాగే ప్రతి పనికి వేరువేరుగా రివాల్వింగ్ ఫండ్ రావాల్సిన పనిలేదని ఆ పాఠశాలకు వచ్చిన వేరే నిధులను కూడా ఇతర పనులకు ఉపయోగించి నిర్ణయించుకున్న పనులను పూర్తిచేసే విధంగా చేయాలని, బడి బయట ఉన్న పిల్లలను వెంటనే గుర్తించి వారిని స్కూల్లో ఎన్రోల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈఓలు, డిజిటల్ అసిస్టెంట్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు పాఠశాలలలో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని దానివల్ల జిల్లా పర్సంటేజ్ కొంతవరకు తగ్గిందని అందరూ పనులను వేగవంతంగా చేయాలన్నారు. ప్రతి పనికి వేరువేరుగా రివాల్వింగ్ ఫండ్ రావాల్సిన పనిలేదని ఏపనికి వచ్చిన నిర్ణయించుకున్న మేరకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆదేశించారు. పాఠశాలలో మంజూరైన పదిరకాల పనులను వేగవంతంగా నిర్వహించేలా చూడాలని మొదట మంచినీటికి, టాయిలెట్ల పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భౌతికంగా పనులు వేగవంతం చేసి ప్రణాళికబద్ధంగా పనులను పూర్తిచేయాలని అన్నారు. దీనికి సంబంధించి జిల్లాలో పలు మండలాలలో వేగవంతంగా జరగని ప్రాంతాల గురించి మాట్లాడుతూ. జిల్లా యావరేజ్ కన్నా తక్కువ ఉన్న మండలాలలో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని వారిలో ఇతర ప్రాంతాలలో ఉన్నా కూడా వారిని ఎన్రోల్ చేయాలన్నారు. గ్రామాలలో వాలంటీర్లు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంఈఓలు, ఎంపీడీవోలు కలసి ఆయా గ్రామాలలో వలస వెళ్లిన వారిని కూడా గుర్తించాలని, వారు ఎన్రోల్ అయ్యేలా చూడాలన్నారు. జెసి ఎస్.వెంకటేశ్వర్, డిఇఓ విజయేందర్‌రావు, ఏపిసి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయ అధికారులతో మాట్లాడుతున్న జెడ్పి ఛైర్మెన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత దేశప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి - బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులుని దుశ్శాలువతో సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎన్.మధుబాల, గ్రంథాలయ సెక్రటరీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీ ఛైర్మన్ గ్రంథాలయంలో జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ మన సమాజం విజ్ఞానదాయక సమాజంగా ఎదగాలంటే గ్రంథాలయాలు అవసరమని అన్నారు. గ్రంథాలయాలను కాపాడుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అన్నారు. వారం రోజులు జరిగే గ్రంథాలయ వారోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ప్రజలను కోరారు. 20న వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మొదలియార్ సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మొదలియార్ కులస్తుల సంక్షేమమే అంజెండాగా ముందు సాగాలని ఏపి ముదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ పిలుపునిచ్చారు. మురకంబట్టు ఎస్‌జిఎం కళ్యాణమండపంలో నిర్వహించిన ది మొదలియార్ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బుల్లెట్ సురేష్‌ను మొదిలియార్ కులపెద్దలు, ప్రజాప్రతినిధులు, సభ్యులు గజమాలతో సత్కరించారు. ఈసమావేశంలో నూతన మొదలియార్ సంఘం కమిటీని, సంఘం ఎడ్యుకేషనల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుల్లెట్ సురేష్, ప్రధాన కార్యదర్శిగా సియన్ రాజశేఖర్, కోశాధికారిగా శివకుమార్, కార్యదర్శిగా సుందరమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా రాంగణేష్ , ఎడ్యుకేషనల్ కమిటీలో అధ్యక్షులుగా బుల్లెట్ సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఏజి బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జీ.కష్ణమూర్తి, సెక్రటరిగా బుల్లెట్ అప్పులతో పాటు నగరంలోని అన్నిప్రాంతాల్లో ప్రాతినిధ్యం వహించేలా పూర్తి స్దాయి కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదలియార్లు ఐక్యతతోనే మన అజెండాలను సాకారం చేసుకోవాలని అన్నారు.

నేటి బాలలు.. రేపటి వెలుగు దివ్వెలు



ప్రజాశక్తి-వి.కోట: నేటి బాలలు..భవిష్యత్తు తరాలకు వెలుగు దివ్వెలని.. పిల్లలు బాల్యం నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలని జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు.. భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. వి కోట లయన్స్ క్లబ్ అధ్యక్షులు సురేంద్ర గౌడ్, ఎంఈవో చంద్రశేఖర్, నాగభూషణం ఇలియాజ్, కష్ణమూర్తి పాల్గొన్నారు.

సోమల: భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని సోమలలో ఘనంగా నిర్వహించారు. క్రీడాపోటీలల్లో విజేతలకు బహుమతులు అందించారు. అలాగే గ్రంథాలయం నిర్వహణ అధికారి రామకష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

యాదమరి: మండలంలోని 14.కండ్రిగ ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పాఠశాలలో బాల బాలికలకు పాటల పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఐరాల: ఐరాల గ్రంథాలయంలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో నిర్మలాదేవి, ఎంఈవో వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ ఛైర్మన్ సైఫుల్లాఖాన్, ఎంపిటీసీ ఖాదర్ బాషా, శీరాజున్నిసా వైసీపీ నాయకులు కరీముల్లా, ఉపాధ్యాయులు అక్బర్, వెంకీ పాల్గొన్నారు.

కార్వేటినగరం: గ్రంథాలయాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం



బైరెడ్డిపల్లిలో..

చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారి శంకరబాబు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లి: స్థానిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూజలు చేపట్టారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ అంజన్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్, పీడీ రామచంద్ర, మురళీ, దేవదానం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం ఘనంగా 55వ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్కనపల్లి, బైరెడ్డిపల్లి పాఠశాలల్లో ఎంఈవో సాయిలీల హాజరై విద్యార్థులకు బాలల దినోత్సవ సందేశాన్ని వివరించారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

పెద్దపంజాణి: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డిపల్లి, భద్రాచలం, లింగాపురం సమీపంలోని మదర్ థెరిసా పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు.



చౌడేపల్లెలో..

పలమనేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లీలారాణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలను సందర్శించారు.

పులిచెర్ల: కల్లూరు, ఎల్లంకివారిపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తాతయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది.

గంగవరం: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సోమవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.

బంగారుపాళ్యం: మండలంలోని కూర్మాయపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి పాల్గొన్నారు.




ఉర్దూ పాఠశాలలో పాల్గొన్న ఎంఈవో లీలారాణి



పెద్దపంజాణిలో..



ఎస్ఆర్‌పురంలో..



సోమలలో..

దళితులకు న్యాయం చేయండి



తహశీల్దార్ అమర్నాధ్‌కు వినతిని అందిస్తున్న గోపిశెట్టిపల్లి దళితులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: నిశ్శంకదుర్గం లెక్కదాఖలాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన వారికి పట్టాలు పంపిణీ చేసి దళితులకు న్యాయం చేయాలని గోపిశెట్టిపల్లి దళితులు కోరారు. సోమవారం తహశీల్దార్ అమర్నాధ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు తమ ఆధీనంలో ఉంటున్న ప్రభుత్వ భూమిపై హక్కులు కల్పించాలని కోరారు. కొత్తఇండ్లలోని అగ్రకులాలవారు తమ ఆధీనంలో ఉంటున్న భూములను సాగు చేయకూడదని, ఆ భూములు తమకే కావాలని దాడులకు దిగుతున్నారని వాపోయారు. దళితులుగా తమ ఆధీనంలో ఉంటున్న భూములపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కు వినతి ద్వారా తెలియజేశారు. దీంతో స్పందించిన తహశీల్దార్ ప్రభుత్వ భూములను పరిశీలించి అర్హులైనవారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

అంతర్ కళాశాలల పోటీల్లో

ఎంవిఆర్ కళాశాల విద్యార్థి ప్రతిభ



ప్రజాశక్తి -గంగవరం: ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో సోమవారం అన్ని డిగ్రీ కళాశాలలకు జరిగిన అంతర్ కళాశాలల కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఎంవిఆర్ కళాశాలకు చెందిన వంశీకృష్ణ అనే విద్యార్థి 50 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, కట్టా విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి తదుపరి జాతీయ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యాడు. గంగవరం మండలం లాంటి చిన్న ఊరి నుంచి జాతీయ స్థాయి యూనివర్సిటీ క్రీడలకు ఎంపికయ్యే విధంగా వంశీకృష్ణ తయారవడంపై యూనివర్సిటీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అంతటి ఘనవిజయం సాధించిన వంశీకృష్ణను కళాశాల యాజమాన్యం ఎంవీఆర్, కిషోర్, ప్రమోద్ అభినందించారు.

పోలీస్‌స్టేషన్లో బహిరంగ వేలం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: ఎస్ఆర్‌పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 17 ద్విచక్ర వాహనాలకు, ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఈనెల 17 తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరిండెంట్, ఎస్ఈబి చిత్తూరు వారి సమక్షంలో, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిర్ణయించిన ధరలను బట్టి బహిరంగ వేలం వేశారు. ఎవరైనా ఈ వాహనాల వేలంలో పాల్గొనాలనుకున్న వాళ్లు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిర్ణయించిన ధరల కంటే అధికంగా బహిరంగ వేలంలో పాడుకుని సదరు వాహనాలను సొంతం చేసుకోవచ్చునన్నారు.

అంటు వ్యాధులపై అప్రమత్తత అవసరం



ప్రజాశక్తి -యదమరి : అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ కీనాటం పల్లి హరిజనవాడలోని ప్రజలకు సూచించారు. సోమవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కీనాటం పల్లి హరిజనవాడలోని సిహెచ్ఓ అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని దీనివల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాత్రి వేళలో దోమతెరలు వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి, ఎంఎల్ హెచ్‌పి దిల్షాద్, మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు, ఆశా అంజలి తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో వ్యర్థాల తొలగింపు



వారపు సంతలో వ్యర్థాలను తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో గల వారపు సంత అపరిశుభ్రంగా ఉండడంతో సర్పంచి భాషా మసూద్, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ ఆధ్వర్యంలో సోమవారం చెత్తాచెదారం తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వారపు సంతలో పేరుకుపోయిన వ్యర్థాలను డోజర్ సాయంతో పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. దీనివల్ల వ్యాపారస్తులకు, కొనుగోలుదారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఈఓఆర్డి గఫూర్ ,మెకానిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి కాలువ సమస్య పరిష్కరిస్తాం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: గ్రామ పంచాయతీలోని ముత్యాలమ్మగుడి వీధిలో ఉన్న మురుగునీటి కాలువ సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ ఆర్.ఇబ్రహీం ఖాన్ అన్నారు. సోమవారం ముత్యాలమ్మ గుడి వీధి గృహయజమానులను కలిసి వారితో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వై.షీరాజ్ యున్నిశా, మండల కో-ఆప్టెడ్ మెంబెర్ కావేరి భాషా, జిల్లా మైనారిటీ కార్యదర్శి సైఫుల్లాఖాన్, వైసీపీ నాయకులు కరీముల్లా, బషీరీయుద్దీన్, వార్డుమెంబెర్స్ సలీం, నిజాం పాల్గొన్నారు.

పేదల కోసమే వైసీపీ ప్రభుత్వం : డిప్యూటీ సీఎం



ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం దిగువ పల్లాలు గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.సోమవారం ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ పేద ప్రజల కోసమే ఆవిర్భవించిన పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ .రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని తెలిపారు. అందుకోసమే అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి నవరత్నాల్లో భాగంగా లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ సభ్యులు చలంపాళ్యం సుకుమార్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామసాని పద్మనాభరెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షురాలు కామసాని భారతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బట్టే సుబ్రహ్మణ్యం, వైసీపీ నేతలు బోడిరెడ్డి పెద్దరెడ్డి, బండి రోశిరెడ్డి పాల్గొన్నారు.

గుడిపల్లి : మండలంలోని సోడిగానిపల్లి గ్రామపంచాయతీలోని దిగువ చీకర్లపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోవిందప్ప, ఎంపీటీసీ నారాయణస్వామి, జెడ్పిటిసి కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి, మండల కో-కన్వీనర్ రామ్మూర్తి, యువత అధ్యక్షులు రవి, ఆర్వి వెంకటాచలం పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి



ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వానికి గుర్తింపు వచ్చేలా చూడాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్సీ) ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రోగులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, అదే విధంగా అన్ని రకాల వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉండాలని చెప్పారు. కు.ని ఆపరేషన్లు, కాన్పుల సంఖ్య పెరిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యం కల్పించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి రోజు విధులు నిర్వహించే వైద్యాధికారుల పేర్లు, వారు ఏ వ్యాధికి చికిత్స అందిస్తారో వివరాలను డ్యాష్ బోర్డులో నమోదు చేయాలని అన్నారు. ఎంపీడీవో మోహన మురళీ,కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి,వైద్యాధికారులు మురళీకృష్ణ, గోపీనాథ్ పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

అనుభవంలో ఉన్న భూములకు పట్టాలివ్వండి

తుంబకుప్పం దళిత గ్రామస్తులు



ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇప్పించాలని తుంబ కుప్పం దళిత గ్రామస్తులు కోరారు. సోమవారం ఎంపీపీ అమరావతి, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అన్నామాల్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తుంబకుప్పం గ్రామ పంచాయతి దళిత వాడలో ఉన్న సుమారు 100 కుటుంబం సభ్యులు గత 75 సంవత్సరాలుగా తుంబకుప్ప సెట్టేరి రెవిన్యు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. అనుభవంలో ఉన్న భూమిలో కొబ్బరి చెట్లు, మమిడి చెట్లు, వేరుశనగా, టమోటా పంట పండించుకుంటన్నామని అన్నారు. ఈ భూమిని తమ తాతల కాలం నుండి సాగు చేస్తూ పలసాయంలో అనుభవిస్తున్నామని ప్రభుత్వ తమకు పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. తుంబ కుప్పం దళితవాడ గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించండి



ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల వైద్యాధికారి డాక్టర్ రాజా, డీపీఎంఈవో ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్ హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుంచి డిసెంబర్ 5 వరకు పక్షోత్సవాలు జరుగుతాయని, మండలంలో ఇంటింటికీ వెళ్లి ఎర్రికైనా తెల్లని మచ్చలు ఉంటే గుర్తించాలని సూచించారు.

పులిచెర్ల: కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణంలో మధుమేహ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి జనకీరావు మాట్లాడుతూ ఆహార నియమాలు, క్రమం తప్పకుండా వ్యాయామం, నడక చేపడితే మధుమేహాన్ని దూరం చేయవచ్చున్నారు. ధూమపానం, మద్యపానంను దూరంగా పెట్టాలని, ఆరోగ్య సూత్రాలను పాటిస్తే మధుమేహాన్ని దూరం చేయడం చాలా సులభతరమని తెలిపారు. వైద్యాధికారిణి హరిప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ పంచాయతీ పార్టీ

అధ్యక్షులుగా మునుస్వామి






ప్రజాశక్తి - గుడిపల్లి : మండలంలోని ఓఎన్ కొత్తూరు గ్రామపంచాయతీ వైసీపీ గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులుగా మునుస్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా శివప్ప నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ భరత్‌కి, ఎంపీ రెడ్డప్పకి, మండల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి పని చేస్తామని వారు తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా లక్ష్మీపతి



ప్రజాశక్తి-సోమల : నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరులో ఆదివారం నిర్వహించిన నియోజక వర్గం ఎమ్మార్పీఎస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర సోమల మండల కన్వీనంగా లక్ష్మీపతిని ప్రకటించారు. మండలంలోని కందూరు ప్రాంత వాసి అయిన లక్ష్మీపతి మాట్లాడుతూ దళితుల హక్కులు ఆశయాల కోసం నిరంతర పోరాటంలో తన వంతు పాత్రను పోషిస్తానని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉద్యమాలను ముందుకు నడిపిస్తానని అన్నారు.

వాలంటీర్ల ఔదార్యం



ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలోని సచివాలయ వాలంటీర్లు తమ ఓదర్యాన్ని చాటుకున్నారు. ఇటీవల నాగుల చవితి పండగ రోజున పూజ చేసేందుకు మోటార్‌ను ఆన్‌చేయగా విద్యుత్ షాక్‌తో వాలంటీర్ వంశీ రెడ్డి మరణించిన పాఠకులకు విదితమే. దీంతో వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో బొమ్మయ్యపల్లి సచివాలయంలో పనిచేసే సహ వాలంటీర్లు అందరూ కలిపి రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. వారి గొప్పతనాన్ని గ్రామస్తులు కొనియాడారు.

దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎమ్మెల్సీ ఓట్ల కోసం నియోజకవర్గంలో అర్హత కలిగిన పట్టభద్రుల నుంచి ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలిస్తున్నామని తహసీల్దారు ఇన్బనాదన్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలతో ఎమ్మెల్సీ ఓట్లపై సమీక్షించారు. 18వ తేదీలోపు పరిశీలించి 23న ఓటర్ల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే 23 నుంచి డిసెంబర్ 9వ తేదీలోపు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు.

విద్యుత్ ఛార్జీల చెల్లింపులో మార్పు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: వినియోగదారులు విద్యుత్ ఛార్జీలను ఇకమీదట ఆన్లైన్ చెల్లింపులు, గూగుల్ పే, జిమెయిల్ ద్వారా చెల్లించేందుకు 56221 స్థానంలో 58211 ఉపయోగించు కోవలసిందిగా బైరెడ్డిపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈ హేమచంద్రుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

స్వప్రయోజనాలకు కులాన్ని అడ్డుపెట్టకండి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: స్వప్రయోజనాల కోసం కులం అడ్డుపెట్టరాదని బలిజ సంఘం మాజీ అధ్యక్షులు ఆవుల శాంతమూర్తి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైసీపీకి చెందిన న్యాయవాది తోట పురుషోత్తం, కోడి విద్యాసాగర్, చిక్కురుపల్లి శ్రీనివాసులు ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి మండలంలోని బలిజలంతా వైసీపీలోనే ఉన్నట్టు ఆయనకు తెలపడంపై ఆ సంఘం నాయకులు వ్యతిరేకించారు. మూడు రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ సొంత ప్రయోజనాల కోసం కులస్తులను ఒకే పార్టీలో ఉన్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బలిజ సంఘ నాయకులు మునిరత్నం, వెంకటేశులు, శివరాజు, సుధాకర్, పురుషోత్తం, నారాయణస్వామి, వెంకటపతి, రంగనాథ్, బాలసుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందికి క్లార్ట్ యాప్‌పై శిక్షణ



ప్రజాశక్తి-చౌడేపల్లె : ఫౌండేషన్ ఫర్ ఏకలాజికల్ సెక్యూరిటీ (ఎఫ్.ఈ.ఎస్) అధ్వర్యంలో సోమవారం చౌడేపల్లి మండల కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి క్లార్ట్ యాప్ (కంపోసిట్ ల్యాండ్ అసెస్మెంట్ అండ్ రెస్టోరేషన్ టూల్)పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి వనరుల్లో అనువైన ప్రదేశంలో క్లార్ట్ యాప్ ద్వారా పనులు ఎలా గుర్తించి వర్క్ ఎస్టిమేషన్ వేసే పద్ధతులపై పెద్దపంజాణి, చౌడేపల్లి, పుంగనూరు మండలాల ఉపాధి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అనంతరం 29ఎ చింతమాకులపల్లి పంచాయితీ ఉపాధి సిబ్బందితో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏపివో శ్రీనివాసులు, జేలు రఘు, ధీరజ్, ఎఫ్.ఈ.ఎస్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్ సదాశివ, ధనశేకరన్, రాణిరెడ్డి, ఎంటి శ్రీనివాసులు, ఎఫ్టిలు నవీన్, ప్రమీల, శ్యామల, ప్రమీల, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రేపు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి - రామకుప్పం: భారతీయ అంబేద్కర్ సేన, నారాయణ హృదయాలయ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రామకుప్పం మండల కేంద్రంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల భారతీయ అంబేద్కర్ సేన నేతలు తెలిపారు. స్థానిక శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద నిర్వహించే ఈ శిబిరంలో నారాయణ హృదయాలయ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మంజునాథ్ రోగులకు ఉచిత సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద కోలారు నారాయణ హృదయాలయం ఆసుపత్రిలో ఉచితంగా వైద్య శిక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని మండల పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి- చౌడేపల్లె: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం చౌడేపల్లె శాఖా గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.

అధికారుల వేధింపులు అరికట్టాలి

కరపత్రాలు విడుదల చేసిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- గూడూరు: మున్సిపల్ కార్మికులపై మున్సిపల్ అధికారుల దాడులు అరికట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సి.ఐ.టి.యు. కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల పలు సమస్యలపై కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.గోపినాథ్, పట్టణ కార్యదర్శి దార కోటేశ్వరరావు, జిల్లా సభ్యులు బి.ప్రసాద్, బి.మురళి, బి.పెంచల ప్రసాద్, మహీంద్రా, పెంచలయ్య, శ్రీనివాసులు, వాసుదేవ, బాలాజీ,శాంతి వర్ధన్, రాఘవయ్య, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.